Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.


# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 7 సంచిక : 251
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
బుధవారం 14 ఫిబ్రవరి 2024


## ఆడుదాం ఆంధ్రా సూపర్ సక్సెస్

● రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు ● సీఎం జగన్ మోహన్ రెడ్డి ● క్రీడల్లో రాణించే సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం ● ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ ● ఆడుదాం ఆంధ్రాతో 37 కోట్ల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ ● విజేతలకు 12.21 కోట్ల విలువైన బహుమతులు అందజేస్తున్నాం ● ముగింపు వేడుకల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ఆడుదాం ఆంధ్ర ఆరోగ్యం, వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ఉద్దేశం అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రెండో ఉద్దేశం గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించగలిగితే, సానపట్టగలిగితే, సరైన శిక్షణ ఇవ్వగలిగితే మనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్ర రాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేస్తున్నాం. 25.40 లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారు. 3.30 లక్షల పోటీలు గ్రామ, వార్డు స్థాయి లో జరిగాయి. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో, 7346 పోటీ లు నియోజకవర్గ స్థాయిలో, 1731 పోటీలు జిల్లా స్థాయిలో, 260 మ్యా చ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించాం. ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖ లో, ఈ ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ము గింపు సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు ఇచ్చాం. 12.21 కోట్ల బహుమతులు ఈరోజు పోటీలో పాలుపంచుకున్న మన పిల్లలందరికీ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, వీరితోపాటు మిగతా ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్, వాలీబాల్, ఏపీ ఖోఖో అసోసియేషన్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా పాల్గొంటూ ట్యాలెంట్ కలిగిన 14 మందిని వాళ్లు దత్తత తీసుకొని మరింత ట్రైనింగ్ ఇచ్చే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. క్రికెట్ నుంచి ఇద్దరు పిల్లలకు, ఇద్దరు చెల్లెమ్మలకు నలుగురిని గుర్తించాం. కబడ్డీ నుంచి ముగ్గురు మగపిల్లలు, ఒక చెల్లెమ్మను గుర్తించాం. వాలీబాల్ నుంచి ఒక మగపిల్లాడు, ఒక చెల్లెమ్మ, ఖోఖో నుంచి ఒక తమ్ముడు, చెల్లెమ్మను గుర్తి ంచాం. బ్యాడ్మింటన్ నుంచి కూడా ఒక తమ్ముడు, చెల్లెమ్మను గుర్తిం చాం. వీళ్లకు ఇంకా సరైన ట్రైనింగ్ ఇవ్వగలిగితే జాతీయ, అంతర్జాతీ య స్థాయిలో ఆడే పరిస్థితి ఉంటుందని మరింత ట్రైనింగ్ ఇచ్చేలా అడుగులు వేయగలిగాం. పవన్ (విజయనగరం), కేవీఎం విష్ణువర్ధిని (ఎన్టీఆర్ జిల్లా) చెల్లెమ్మ.. వీళ్లిదరినీ చెన్నై సూపర్ కింగ్స్ దత్తత తీసుకొని మరింత ట్రైనింగ్ ఇచ్చేలా శ్రీకారం చుట్టారు. శివ (అనపర్తికి), కుమారి గాయత్రి (కడప జిల్లా) చెల్లెమ్మను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చింది. కబడ్డీకి సంబంధించి సతీష్ (తిరుపతి), బాలకృష్ణారెడ్డి (బాపట్ల), సుమన్ (తిరుపతి) ఈ ముగ్గురినీ కబడ్డీకి సంబంధించి ప్రో కబడ్డీ టీమ్ దత్తత తీసుకుంది. సుమన్‌ను, సంధ్య (విశాఖ)ను ఏపీ కబడ్డీ అసోసియే షన్ దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చింది. వాలీబాల్ కు సంబంధి ంచి ఎం.సత్యం (శ్రీకాకుళం), మహిళలకు సంబంధించి మౌనిక (బాపట్ల) వీళ్లిద్దరినీ బ్లాక్ హాక్స్ సంస్థ దత్తత తీసుకునేందుకు ముందుకొ చ్చింది. ఖోఖోకు సంబంధించి కె.రామ్మోహన్ (బాపట్ల), హేమావతి (ప్రకాశం)ని ఖోఖోలో తర్ఫీదు ఇచ్చేందుకు ఏపీ ఖోఖో అసోసియేషన్ ముందుకొచ్చింది. బ్యాడ్మింటన్ ఎ.వంశీకృష్ణంరాజు (ఏలూరు), ఎం.ఆకాంక్ష (బాపట్ల) వీళ్లిద్దరినీ ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ దత్తత తీసుకొనేందుకు ముందుకొచ్చింది. వీళ్లందరికీ 14 మందికి రాష్ట్ర ప్రభుత్వం తోడుగా

- 2లో

## కోటి ఎకరాలకు నీరందించాం అన్నది అబద్ధం : సిఎం రేవంత్

● 94వేల కోట్లు కర్చు పెట్టి కేవలం నీరు అందిందించింది 98 వేల ఎకరాలకే ● 2లక్షల కోట్లతో ప్రాజెక్ట్ కడితే 19.63లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించే సామర్థ్యం ● రాజకీయ లబ్దికోసం కాళేశ్వరం గురించి పబ్లిసిటీ లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం వృధా ● మంత్రుల బృందం తో మేడి గడ్డ లక్ష్మీ బ్యారేజ్ పరిశీలించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ● కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**తెలంగాణ, కలంకౌంటర్ :** కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన లోపాలను రాష్ట్ర ప్రజల ముందు ఉంచేందుకే మేడి గడ్డ లో పర్యటించి భారీ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో మేడి గడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశం (పవర్ పాయింట్ ప్రజెంటేషన్) కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైయ్యారు. రోడ్డు మార్గంలో హైదరాబాద్ నుండి మేదిగడ్డకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తం కుమార్ రెడ్డి,సీతక్క, సిపిఐ ఫ్లోర్ లీడర్ పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన మేడి గడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో పిల్లర్లు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి నుంచి ప్రాజెక్టు ఎడమ వైపు లోని కాపర్ డ్యాం వద్దకు చేరుకొని పిల్లర్ల లో పగిలిన 7వ బ్లాకు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మేడి గడ్డ వద్ద మంత్రుల బృ ందం, ఎమ్మెల్యే లతో కలిసి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో పాల్గొని ప్రాజెక్ట్ నిర్మాణానికి అంచాన వ్యయం నిర్మాణానికి జరిగిన కర్చు , విద్యుత్ బిల్లు సంవత్సరం లో జరిగిన మింటినెన్స్ కర్చులు,ఎన్ని ఎకరాల ఆయకట్టు కు నీరు అందిస్తున్న విషయాల పై భవిష్యత్ కార్యాచరణ పై పి పి టి ద్వారా అదిగి తెలుసుకున్నారు. విజిలెన్స్ అధికారుల ద్వారా విజిలెన్స్ ఎంక్వైరీ జరిగిన విధానాన్ని తెలుసుకున్నారు.

## ఆరు నూరైనా తెలంగాణకు అన్యాయం జరగనివ్వను: కేసీఆర్

**నల్గొండ,కలంకౌంటర్ :** ఆరు నూరైనా తెలంగాణకు అన్యాయం జరగనివ్వనని భారాస అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నల్గొండ శివారులోని మర్రిగూడ బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కృష్ణా జలాల కోసం చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రజలకు పిలుపునిచ్చారు. "కాలు విరిగినా కట్టె పట్టుకొని నల్గొండకు వచ్చా..ఇది రాజకీయ సభ కాదు. ఉద్యమ సభ, పోరాట సభ. ఫ్లోరైడ్ వల్ల నల్గొండ ప్రజల నడుములు వొంగి పోయాయి. ఆ నాడు బాధితులను దిల్లీకి తీసుకెళ్లి అప్పటి ప్రధానికి చూపించాం. నీళ్లు లేకపోతే తెలంగాణ ప్రజలకు బతుకు లేదు. 24 ఏళ్లుగా పక్షి లాగా తిరిగి రాష్ట్రం మొత్తం చెప్పాను. తెరాస ప్రభుత్వం వచ్చాకే ఫ్లోరైడ్ సమస్య పోయింది. ఇప్పుడు నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మారింది. పోరాటం చేసి రాష్ట్రం తెచ్చి పదేళ్లు పాలించా. నా పాలనలో ఎవరికీ తక్కువ చేయలేదు. కొందరు ఓట్లు వచ్చినప్పుడే ప్రజల వద్దకు వస్తారు. నా ప్రాంతం, నా గడ్డ అనే ఆరాటం ఉంటే ఎక్కడివరకైనా పోరాడవచ్చు. పక్కనే కృష్ణమ్మ ఉన్నా ఫలితం లేకపాయే అని అప్పట్లో నేనే పాట రాశా. బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తయ్యింది, దిండి ప్రాజెక్టు పూర్తి కావొచ్చింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయి. ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లా జీవన్మరణ సమస్య కృష్ణా జలాలు. ఏడాది పాటు తాత్కాలిక ప్రాతిపదికన కృష్ణా జలాలు కేటాయించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు సగం వాటా కేటాయించాలని కేంద్రాన్ని ఎన్నో సార్లు అడిగాం. ఇప్పుడు కృష్ణా జలాల్లో వాటా కోసం ట్రైబ్యునల్ ముందు పోరాడాలి. తెలంగాణకు అన్యాయం జరిగితే చివరి శ్వాస వరకు పులిలా కొట్లాడతా. పిల్లి మాదిరిగా ఉండనని సీఎం కేసీఆర్ అన్నారు.



## అవినీతిపై చర్చకు సిద్ధం

● శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన 'శంఖారావం' సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

- 4లో


అఖిల భారత్ శ్రీవాసవి పెనుగొండ టెంపుల్ ట్రస్ట్ (రి)
ప్రాజెక్ట్ ఆఫీస్ : వాసవి శాంతి ధామము, పెనుగొండ పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఫోన్ : 08819 - 246252/248686
హెడ్ ఆఫీస్ : బెంగుళూరు - 560020, ఫోన్: 23360555
Email : vasavipenugonda@rediffmail.com, www.vasavipenugonda.com

శ్రీశ్రీశ్రీ కృపానంద పురి స్వామీజీ
పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి
పెనుగొండ క్షేత్రం నందు 5వ ప్రతిష్ఠాపన వార్షికోత్సవ మహోత్సవములు
18.02.2024 - 20.02.2024

డా॥ పి.ఎస్. గోవిందరాజులు
అధ్యక్షులు
ఆదిపరాశక్తి - శ్రీ వాసవి

పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్రావధాని
బ్రహ్మశ్రీ డా॥ శ్రీ గరికిపాటి నరసింహరావు గారిచే ప్రవచనం
తేది. 19 ఫిబ్రవరి 2024, సోమవారం సమయం. సా॥ 05-00 గం॥ లకు
అందరికి
స్వాగతం - సుస్వాగతం



ప్రథమ వర్ధంతి

కీ॥శే॥ ఇస్కా వేణుగోపాలరావు గారు
జననం : 09-05-1951 మరణం : 25-01-2023
మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల
పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది మాకు అదర్శంగా నిలచి మీరు
మా నుండి దూరమైనమీ మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనేఉంటాయి..
కీ॥శే॥ ఇస్కా వేణుగోపాలరావు గారికి
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ.. మీ దివ్య ఆశీసులతో మరియు మీ తీపి జ్ఞాపకాలతో..
ది.14-02-2024 బుధవారం నాడు నెల్లూరులోని మా స్వగృహం నందు
ఉదయం 10గం॥లకు ప్రథమ వర్ధంతి జరుగును కావున తెలియపరచడమైనది.
కుమారుడు : ఇస్కా రాజేష్ బాబు
కుటుంబ సభ్యులు

# మోపిదేవి స్వామివారికి వాహనం అందించిన దాతలు...



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కొడాలి గ్రామస్తులు కంఠంనేని వెంకటకృష్ణారావు, వారి కుమార్తె దీప్తి అల్లుడు శ్రీకాంత్ రెడ్డి వారి సహకారంతో మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉత్సవాల సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించుటకు స్వామివారి ఊరేగింపునకు ఉపయోగపడే విధంగా సుమారు రెండున్నర లక్షల రూపాయలు విలువగల ఎడ్ల బండిని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు గారికి అందజేశారు. స్వామివారికి సొంతంగా వాహనం ఏర్పాటు చేసినందుకు. కంఠం నేని వెంకటకృష్ణా రావు మరియు రావి నాగేశ్వరరావు కి రజకులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావూరి రామకృష్ణ, బొందలపాటి ప్రసాదు, ఆలయ అర్చకులు బుద్ధ ఫణి కుమార్ శర్మ, మోపిదేవి ప్రభాకర్ రావు, పోతార్లంక కుమార్ స్వామి, మోపిదేవి సోమేశ్వరరావు, మోపిదేవి మురళి, మోపిదేవి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారికి వెండి నాగ పడిగ అందజేత



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి మచిలీపట్నం వాస్తవ్యులు కె.రామకృష్ణ సుబ్రహ్మణ్యేశ్వర రావు వెండి నాగ పడగ ఆలయ సూపరింటెండెంట్ బొప్పాన సత్యనారాయణ కి అందజేసారు వీరిని ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# "ప్రజా దీవెన" కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము





**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** గూడూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా "ప్రజా దీవెన" కార్యక్రమంలో పాల్గొని గడపగడపను సందర్శిస్తున్న పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము.

# న్యాయవాదుల నిరసన



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నూతన భూ హక్కు చట్టం రద్దు చేయాలని కోరుతూ జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ దేవత విగ్రహం ఎదుట ప్లే కార్డులు ప్రదర్శిస్తూ న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

# 16వార్డ్ లో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం



**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు నగర పంచాయతీ నియోజకవర్గ బూత్ కన్వీనర్ రెగళ్ళ మోహన్ రెడ్డి అధ్యక్షతన 16వార్డ్ లో బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన, టౌన్ అధ్యక్షులు చలమల సత్య నారాయణ, మాజీ జడ్పీ చైర్మన్ సుధారాణి ఈ సమావేశంలో వార్డ్ ఇంచార్జ్ తిరుమలశెట్టి వేణు ,కౌన్సిలర్ పరసా శ్రీనివాసరావు (బీరువాలు బాబు),గత్తం నాగేశ్వరరావు, మరియు చిన్ని శ్రీనాథ్,మంద శోబాన్, రాంబాబు,మస్తాన్ , లక్ష్మణ్, తదితర బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు







**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నందు షష్టి కళ్యాణ మహొత్సవం లో భాగంగా మంగళవారం స్వామి వారి పెండ్లి కుమారుని చేసారు ..ఈ కార్యక్రమంలో చల్లపల్లి టెంపుల్స్ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వణాధికారి యన్ .యస్ .చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ సూపర్డెంట్ బొప్పాన సత్యనారాయణ స్వామివార్లకు మరియు అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధ పవన్ కుమార్ శర్మ, ఆలయ వేద పండితులు విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ,అర్చిక స్వాములు, వేదపారాయణ దారులు ఆలయ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ విజయ దుర్గమ్మ భజన కోలాట బృందం గుడివాడ వారిచే లలితా సహస్రనామం సాయి బాబా చాలీసా కోలాటం మీనాక్షి ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించారు.

# 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ లో సత్తా చాటిన హెడ్ కానిస్టేబుల్

- అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల,కలంకౌంటర్ :** ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీలలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం లోని గచ్చిబౌలి స్టేడియం నందు జరిగిన 5వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున 40 ప్లస్ విభాగంలో పాల్గొని పోల్ వాల్ట్, షర్ట్ పుట్ లలో బాపట్ల జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు పతకాలు సాధించాడు. పోల్ వాల్ట్ లో స్వర్ణ పతకం, షర్ట్ పుట్ లో రజత పతకం సాధించి, ఉత్తమ ప్రతిభతో ఆకట్టుకున్న నాగరాజు మే లో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ కు ఎంపిక అయ్యాడు. జాతీయస్థాయిలో బాపట్ల జిల్లా పోలీస్ ఖ్యాతిని ఇనుమడింపజేసి అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ కు ఎంపికైన నాగరాజును మంగళవారం ఎస్పి క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించి మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో 24 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొన్నా 5వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున బాపట్ల జిల్లా పోలీస్ శాఖ నుండి 40 ప్లస్ విభాగంలో పాల్గొన్నా హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.నాగరాజు పోల్ వాల్ట్ లో స్వర్ణ, షర్ట్ పుట్ లలో రజత పతకాలు సాధించి జిల్లా పోలీస్ ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేయడం అభినందనీయమన్నారు. మే లో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో కూడా పాల్గొని పతకాలను సాధించాలన్నారు.


# మార్చి 15న మహాత్మ జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహావిష్కరణ


- మల్లాది ప్రసాదరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**రెడ్డిగూడెం,కలంకౌంటర్ :** ఎమ్మార్పీఎస్,ఎస్టీ,బిసి,మైనార్టీ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది ప్రసాదరావు అధ్యక్షతన ప్రజా సంఘాల సమావేశం మంగళవారం రెడ్డిగూడెం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహ ఆవిష్కరణ మార్చి 15న మైలవరం నియోజకవర్గం,రెడ్డిగూడెం మండల కేంద్రం ప్రధాన సెంటర్ నందు ఏర్పాటు చేయటానికి తీర్మానించినట్లు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు అన్ని కుల సంఘాలు,రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.మార్చి 15న జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దళిత,గిరిజన, బహుజన,మైనార్టీ సంఘాలు,సామాజిక కార్యకర్తలు, ప్రజాస్వామిక వాదులు, విద్యావంతులు,మేధావులు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కే గౌడ్,ముదిరాజు సంఘం నాయకులు శివనాగులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కాంతారావు, యాదవసంఘం మండల కార్యదర్శి కట్టా గోపియాదవ్,మైనార్టీ సంఘం నాయకులు షహీద్,రజక సంఘం మండలాధ్యక్షులు లచ్చారావు,బీసీ సంఘం నాయకులు బలగని గోపి,జిల్లా దళిత నాయకులు పి.ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి





**కందుకూరు,కలంకౌంటర్ :** అర్బన్ పరిధిలోని జగనన్న సచివాలయ గృహ సారథులు మృతికి చలించిన స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధరరెడ్డి మృతులైన గృహ సారథులు కుటుంబాలను చేదోడు వాదోడుగా ఆదుకోవాలనే సదుద్దేశంతో ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. గృహ సారథులు గత నాలుగు దశాబ్దాలుగా మానుగుంట కుటుంబానికి విధేయులుగా మహీధర్ రెడ్డి కి అనుచరులు గా కొనసాగుతున్నారు. వైయస్సార్ సిపి పార్టీ నాయకులుగా వుంటూ జగనన్న సచివాలయం పరిధిలో గృహ సారథులు గా బాధ్యతలు నిర్వహించారు. ఎమ్మెల్యే సొంత మొత్తము బాధిత కుటుంబాలకు అందించడం జరిగింది.శ్రీనగర్ కాలనీ సచివాలయం గృహ సారథి పారాబత్తిన మాధవరావు, శ్రీరామ కాలనీ సచివాలయం గృహ సారథి కలిశెట్టి బాలకోటయ్య, కేసరి గుంట కాలనీ సచివాలయం గృహ సారథి పొట్లూరి నాగభూషణం, సంతోష నగర్ సచివాలయం గృహ సారథి షేక్ అమీర్ బాషా కుటుంబాలకు ఒక్కొక్కరికి డెభై ఐదు(75,000) వేల రూపాయలు చొప్పున గృహ సారథులు కుటుంబాలను సందర్శించి జె సి యస్ ద్వారా పంపిణీ చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలిపారు ఈకార్యక్రమం లో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సూరం.వేణుగోపాల్ రెడ్డి, పాశం కొండయ్య, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ,సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, షేక్ బాబ్ జాన్, దేవరకొండ ఆదిలక్ష్మి, షేక్ షాహుల్ హమీద్, తలారి ప్రసన్న కుమారి, పార్టీ నాయకులు షేక్ నాసిర్, షేక్ నయీమ్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా సూపర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది. పైన పేర్కొన్న సంస్థలు కలిసి ఒక్కటై మన పిల్లలకు తర్ఫీదు ఇచ్చేందుకు అడుగులు ముందుకు పడుతున్నాయి. ఈరోజు మనం చేసిన అడుగు ప్రతి సంవత్సరం జరుగుతుంది. మన పిల్లల్ని ఐడెంటిఫై చేసిమరింత తర్ఫీదు ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేస్తాం. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ, వ్యాయామానికి సంబంధించిన వ్యాల్యూను, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను మరింతగా ముందుకు తీసుకెళ్తూ ప్రోత్సహించే కార్యక్రమం ఇదన్నారు. వీటివల్ల మరింత ప్రోత్సాహం ఆటలకు జరగాలి. మన పిల్లలకు మరింత మంచి జరగాలని మనసారా కోరుకుంటూ పిల్లలకు బహుమతులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

# ఇన్స్పైర్ మనాక్ అవార్డుకు ఎంపికైన కొమ్మారెడ్డి విద్యార్థి



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ప్రభుత్వం 2023 24 విద్యా సంవత్సరానికి గాను ప్రకటించిన ఇన్స్పైర్ మనాక్ అవార్డుకు బంటుమిల్లి కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఎంపికైయ్యాడు. ఈ అవార్డుకు పాఠశాల చెందిన కాగిత ప్రభు విశాల్ 8వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎన్ శ్రీనివాసరావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. త్వరలో ఈ విద్యార్థి బ్యాంక్ ఎకౌంటుకు ప్రభుత్వం నుండి పదివేల రూపాయలు జమవుతాయని ఈ నగదుతో ఈ విద్యార్థి సృజనాత్మకమైన ప్రాజెక్టును తయారుచేసి ప్రభుత్వం వారు జిల్లా స్థాయిలో నిర్వహించబోయే ఇన్స్పైర్ మనాక్ ఎగ్జిబిషన్కు ప్రదర్శించవలసి ఉందని శ్రీనివాసరావు తెలిపారు ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైన విద్యార్థి విషయాలను పాఠశాల డైరెక్టర్లు కొమ్మారెడ్డి కిషోర్, కొమ్మా రెడ్డి సత్య వెంకట గౌరీ శోభ, పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 540 చాక్లెట్లు స్వాధీనం





**ఒంగోలు,కలంకౌంటర్ :** జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి అదేశాల మేరకు అదనపు ఎస్పీ నాగేశ్వరావు నేతృత్వంలో చిమకుర్తి మండలం బుదవాడ గ్రామంలో బీహార్ వాసి రమేష్ సహానీ దగ్గర నుంచి 540 గంజాయి చాక్లెట్లు (3.480 గ్రాములు) సుమారు 10 వేల రూపాయిలు విలువ కలిగిన చాక్లెట్ లను ఎస్ఈబి సిఐ మారయ్య బాబు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం తప్పవని ఈ సందర్భంగా సిఐ మారయ్య బాబు తనదైన శైలిలో హెచ్చరించారు. సమీపంలో ఉన్న క్వారీలలో పనిచేసే వారినే టార్గెట్ చేసుకునే ఇలాంటి వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, ఇలాంటి వాటికి సంబందించి వివరాలను ఎస్ఈబి అధికారులకు తెలియజేస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచి సంగవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ రైడ్స్ లో ఎస్ఐ వినితా రెడ్డి, హెడ్ యూసఫ్ షరీఫ్, కానిస్టేబుల్ రామిరెడ్డి, బాలసుబ్బయ్య, సురేష్, శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

# బాబు షూరిటి భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంతో దూసుకుపోతున్న కాగిత



**పెడన,కలంకౌంటర్ :** పెడన నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం గూడూరు మండలం కోకనారాయణ పాలెం, ఆకుమర్రు గ్రామంలో ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ కోకా నారాయణ పాలెం గ్రామంలో చిగురిసెట్టి జ్వాలా, సుబ్బారావు తదితర 10 కుటుంబాల వారు ఈరోజు వైసీపీ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు విసిగిపోయి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని ఉద్దేశంతో ఈ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కోకా నారాయణ పాలెంలోని 10 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకోవడం జరిగింది. వీరు గతంలో వైసీపీ ప్రభుత్వానికి పనిచేశాం కానీ ఈరోజు జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తేనే ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని ,ఉద్యోగ అవకాశాలు వస్తాయని వీరు కాగితకు చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈరోజు భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా అకుమర్రు గ్రామంలో కూడా ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను వారికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రేపు రాబోయే రోజుల్లో జనసేన ...తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఈ అవినీతి పాలన జగన్మోహన్ రెడ్డిని ఈ వైసీపీ నాయకులను ప్రజలు తిరస్కరించే రోజు త్వరలోనే ఉందని కాగిత అన్నారు ...ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి అన్న, అమరావతి రాజధాని నిర్మించాలన్న, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న జనసేన ...టిడిపి ప్రభుత్వం వస్తేనే అది సాధ్యపడుతుందని కాగిత అన్నారు .ఎంతో అనుభవం గల వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధికి చిహ్నంగా నిలిచారని ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఎంతో మార్పు వచ్చింది అని ఈ రాష్ట్ర ప్రజలకు ఒక నమ్మకం కలిగిందని కాగిత అన్నారు. రేపు రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టే ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు తెలియపరిచి అభివృద్ధి పథంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తారు అని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతన స్వామి, సాదరబోయిన ఏడుకొండలు, కాసగాని శీను, గోపి నాగబాబు,రాము, ఏలేష్,బొర్రా శ్రీను మరియు టీడీపీ నేతలు, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇది దగా డీఎస్సీ కాక మరేంటి?

● సిఎం జగన్ మోహన్ రెడ్డికి షర్మిల సంధించిన 9 ప్రశ్నలివే

**విజయవాడ,కలంకౌంటర్ :** ఏపీ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నిరుద్యోగుల్ని దగా చేసేందుకేనని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం హడావుడిగా ఇచ్చింది దగా డీఎస్సీయేనని షర్మిల అన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 52వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తే ఆయనకు వారసుడిగా చెప్పుకొనే జగనన్న 6వేల పోస్టులతో వేసింది దగా డీఎస్సీ కాక మరేంటని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేసే వైసీపీ నేతలకు, వాళ్లను మోసే సోషల్ మీడియాకు ఇదే నా సవాల్ అంటూ తొమ్మిది ప్రశ్నలు సంధించారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సామాజిక మాధ్యమాల వేదికగా సవాల్ విసిరారు. షర్మిల 9 ప్రశ్నలను సంధించారు. 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడ?ఐదేళ్లు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారు?. ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యమేంటి? టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలి? నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా ? టెట్‌కి 20 రోజులు, తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధి మాత్రమేనా? వైఎస్ హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్‌కి గుర్తులేదా? ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా ? రోజుకు 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా ?. మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా ? ఇది కక్ష సాధింపు చర్య కాదా?. నవ రత్నాలు, జాతి రత్నాలు అని చెప్పుకొనే జగనన్న, ఆయన చుట్టూ ఉండే మంత్రులందరూ ఈ 9 ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలని షర్మిల సవాల్ విసిరారు.

# తిరుమల శ్రీవారి రథసప్తమి వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

● భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యం..





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 16 తేదిన నిర్వహించు వార్షిక శ్రీవారి రథసప్తమి వేడుకలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పి మలిక గర్గ్ శ్రీవారి వాహన మండపం, మాడ వీధులు, పుష్కరిణి, గేలరీ లు, ఎంట్రీ ఎగ్జిట్ గేట్లు, ఇన్నర్ అవుటర్ రింగ్ రోడ్డు, కమాండ్ కంట్రోల్ రూమ్ లను పరిశీలించారు.. అనంతరం రథసప్తమి నిర్వహణకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు గురించి అధికానుకలు పలు సూచనలు చేశారు. అలాగే అత్యవసర వాహనాలకు, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. తిరుమల దేవస్థానం ప్రతి ఏటా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం జిల్లా మలిక గర్గ్ , తితిదే సి.వి.ఎస్.ఓ నరసింహ కిషోర్ పలు శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ శ్రీవారి రథసప్తమి వేడుకలు అతి ముఖ్యమైన పవిత్రమైన రోజు నిర్వహించే ఉత్సవం బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు ఎలా నిర్వహిస్తారో అదేవిధంగా రథసప్తమి నాడు కూడా నిర్వహిస్తారు. మలయప్ప స్వామి వారు ఒకే రోజు మాడ వీధుల్లో 7 వాహనాల పై ఊరేగి భక్తులకు దర్శనం ఇస్తారని, ఈ ఉత్సవాలకి స్థానిక భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా అశేషంగా భక్తులు వస్తారు. గంట గంటకు వాహన సేవలు వున్నందున అధికారులు, సిబ్బంది అప్రమత్తం గా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఉదయం ప్రారంభమయ్యే సూర్యప్రభ వాహనం, గరుడ వాహనం, చక్ర స్నానానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కావున దానికి అనుగుణంగా పోలీసు బందోబస్తు



ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. తిరుమలకు వచ్చు భక్తులకు రక్షణ, భద్రత కల్పించే బాధ్యత పోలీస్ వారిపై ఉంటుంది. కాబట్టి తిరుపతి తిరుమలను అనుసంధానించే రెండు ఘాట్ రోడ్లు, తిరుమల పరిసర ప్రాంతాలలో జిల్లా సాయుధ దళం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తూ జల్లెడ పడుతున్నారు. పోలీసులు భక్తులతో గౌరవంగా, మర్యాదపూర్వకంగా మెలగి రథసప్తమి రోజున ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శివరామి రెడ్డి తిరుమల, డీఎస్పీ యస్బి భాస్కర్ రెడ్డి,తిరుమల డిఎస్పి శ్రీనివాసులు ఆచారి, తితిదే విజిఓ సిఐలు, విజయకుమార్, సత్యనారాయణ, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాశీ విశ్వేశ్వరుని సేవలో దేవకి



**వారణాసి,కలంకౌంటర్ :** కాశీ విశ్వేశ్వరున్ని మంగళవారం వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు స్వామివారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవకి విశ్వేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవకికి తీర్థప్రసాదాలు, స్వామి వారి వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. అనంతరం అభిషేక జలంతో ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వరుని అనుగ్రహం తో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, అందరి పైన కాశీ విశ్వనాధుని అనుగ్రహం ఉండాలని దేవకి ఆకాంక్షించారు.

# కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవోగా శ్రీనివాసులు రెడ్డి...



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ఉత్తరాంధ్రవాసుల ఇలవేల్పు మహిళల కొంగు బంగారం శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవోగా పి శ్రీనివాసులు రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి ఇక్కడ కనకమాలస్మి దేవస్థానం ఈవోగా బాధ్యతలు అప్పగించారు. డిప్యూటీ కమిషనర్ హోదాలో ఉన్న శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించాక దేవస్థానం సిబ్బందితో మాట్లాడారు. ఆలయ ఏ ఈ ఓ కే తిరుమలేశ్వర్ రావ్ ఇతర సిబ్బంది శ్రీనివాసులు రెడ్డి కి అభినందనలు తెలిపారు

# కోదండ రామాలయాన్ని సందర్శించిన ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** స్థానిక రెవెన్యూ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నాగేశ్వరరావు ని శాలువాతో సత్కరించారు. ఆలయ పూజారి గుంటూరు శ్రీనివాసమూర్తి చే ఆశీర్వచనం గావించినారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ప్రశాంతమైన వాతావరణంలో ఆలయ నిర్మాణం జరిగి ఉండటం సంతోషదాయకంగా ఉన్నదని అన్నారు. ఆలయ పురోభి వృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాకుమాను శ్రీనివాసరావు దామ మల్లికార్జునరావు కోటేశ్వరరావు కంచర్ల గోపికృష్ణ ఆలా ప్రసాదరావు కాకుమాని ఆంజనేయులు శ్రీను అత్తంటి మాల్యాద్రి జమ్మలమడుగు సుబ్రహ్మణ్యం ప్రసాద్ రావు కాలనీలోని మహిళా భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

● 24వ తేదీన పుస్తకావిష్కరణ సభ



**కందుకూరు,కలంకౌంటర్ :**కందుకూరు ప్రాంతం యొక్క చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, తాత్విక, ఆధ్యాత్మిక వైభవాన్ని వివరిస్తూ కిషోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్యం ప్రజల మన్ననలు పొందాలి అని స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి అభిలాషించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలపిట్ట పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో చారిత్రక నేపథ్యాన్ని చాకచక్యంగా రచయిత తన దీర్ఘ కవిత ద్వారా చెప్పడం అభినందించదగ్గ విషయం. కావ్యం ఆవిష్కరణ అయ్యి చదవడానికి నాకు ఆసక్తి నెలకొంది అని అన్నారు. ఈసందర్భంగా పుర ప్రముఖులు కోడూరి.వసంతరావు, సూరం వేణు గోపాల్ రెడ్డి, రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ యం.వి.రమణ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు కొత్తూరి హరి కోటేశ్వరరావు,దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ భోది, ఎడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, సీనియర్ అసిస్టెంట్ చంద్రా, రచయిత ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన, శనివారం పాలపిట్ట కావ్యం శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది కాబట్టి సామాజిక వేత్తలు, సాహిత్య సాంస్కృతిక కళాకారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు అందరూ పాల్గొనాలని సభకు అన్ని విధాలుగా సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

# పెద్ద తుమ్మిడి లో వైసిపి అరాచక పాలనపై టిడిపి శ్రేణుల ప్రచారం



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెడన నియోజకవర్గం ఇన్చార్జ్ , కాగిత కృష్ణ ప్రసాద్ సారథ్యంలో వారం బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామపంచాయతీలో టీడీపీ శ్రేణులు వైసిపి అరాచక పాలనపై ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు ఆధ్వర్యంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఇల్లూరి లీలా కృష్ణ, పెద్ద తుమ్మిడి గ్రామ పార్టీ టిడిపి నాయకులు మట్టా బ్రహ్మం బొల్లా శ్రీనివాసరావు, పాలడుగుల వీర వెంకటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి బొర్ర కాశీ విశ్వేశ్వరరావు, భూపతి రమేష్ మైనార్టీ సెల్ నాయకులు ఎండి నజీర్ తదితరులు త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును అలాగే టిడిపి ప్రభుత్వ అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి పర్యటించిప్రచారం చేశారు.


# ఉత్తమ ఫలితాలు సాధించిన బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు




**కందుకూరు,కలంకౌంటర్ :** మంగళవారం విడుదల అయిన జే.ఈ.ఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐ.ఐ.టీ %ఆ% మెడికల్ అకాడెమీ విద్యార్థులు ఎప్పటిలాగే సత్తా చాటారు.మాథ్స్ లో డిస్ట్రిక్ట్ టాప్ మార్క్స్ సాధించిన విద్యార్థులు నజీర్ బాషా (99.43) శ్యామ్ సిద్విలాస్ (97.44) అలాగే మాథ్స్ లో 90 మార్క్స్ పైన 18 మంది విద్యార్థులు సాధించారు.అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు.ఏ .శ్యామ్ శిద్విలాస్(93.28),షేక్ .నజీర్ బాషా(91.23),యు. బ్రహ్మతేజ (85.75)షేక్. అఫ్రిన్ (84.12),ఎం.వి నేహ్యాశ్రీ (83.36)కే . ఏంజెలినా చార్లెస్ (80.20) ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించిన బి .ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్ వెంకటేశ్వర్లు,షాహుల్ హమీద్,ఇర్ఫాన్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది.

# పిల్లలలో ప్రశ్నించే తత్వం పెంచడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం - జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్.

● ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శన



**కందుకూరు,కలంకౌంటర్ :** విద్యార్థులలో శాస్త్రీయ దృక్ఫధాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంచడానికి ఉద్దేశించిన కళాజాత ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన సైన్సు కళాజాత తమ ప్రదర్శనను స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రదర్శన మంగళవారం జరిగింది. జాత కన్వీ నర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ మాట్లాడుతు మారుతున్న సమాజంలో అశాస్త్రీయ ధోరణులు పెరిగిపోతున్నాయని అన్నారు.,పర్యావరణ కాలుష్యం అధికమౌతున్నదని తెలియజేశారు. సాంకేతిక విజ్ఞానం యు-ంవతను పెడదోవ పట్టిస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జన విజ్ఞాన వేదిక పనిచేస్తున్నదన్నారు. పిల్లలలో ప్రశ్నించే తత్వం పెంచడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణ కుమార్, విద్యా విభాగ కన్వీనర్ జి.వి.మాల్యాద్రి, పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు విప్రనారాయణ,మహల్యారావు,జన విజ్ఞాన వేదిక నాయకులు శరత్, చిత్తారు వెంకటేశ్వర్లు,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యాసంస్థల విద్యార్థుల విజయదుందుభి

● విద్యార్థులను ఘనంగా సన్మానించినచైర్మన్ రామకృష్ణ,ఎండి భరద్వాజ



**కందుకూరు,కలంకౌంటర్ :** మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో కందుకూరు పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచిన గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు.కే. చంద్రికకు 96.09%%అశ్రీవ%, సిహెచ్ ఆశిష్ కు 94.52 le సాధించారని చైర్మన్ రామకృష్ణ తెలిపారు. చంద్రికను, ఆశిష్ ను గాయత్రి ఐఐటి మెడికల్ అకాడమీ నందు చైర్మన్ రామకృష్ణ, ఎండి భరద్వాజ ఘనంగా సన్మానించి అభినందించారు. వీరిని ఆదర్శంగా మిగిలిన విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నాణ్యమైన అత్యుత్తమమైన విద్యను అందించడమే గాయత్రి విద్యాసంస్థల లక్ష్యమని సిహెచ్ రామకృష్ణ తెలిపారు.



**ఇటీవల నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసిన మహిళా పోలీసులు..**

–తిరువూరు టౌన్,కలంకౌంటర్ :

# నమస్తే డివిజన్ కార్యక్రమం లో మేయర్






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నమస్తే డివిజన్ పర్యటించిన మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, కార్యక్రమం లో భాగంగా 1 వ డివిజన్ లో కార్పొరేటర్ జోగి చిరంజీవి.

# సీఎం జగన్ ప్రజారంజక పాలనతోనే పార్టీలో చేరికలు : మంత్రి కారుమూరి నాగేశ్వర రావు



**తణుకు,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనే పార్టీలో అధికశాతం చేరికలు జరుగుతున్నా యని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 30వ వార్డులోని టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 30 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులం, మతం. పార్టీ బేదాల్లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తుండడాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారంతా తమ ప్రాంతంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్హులందరికీ అందుతున్నాయా లేదా అనేది చూసుకోవాలని, పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్య ద్వారా పేదవర్గాలకు చెందిన కుటుంబాలను కూడా ఆర్థికంగా నిలబెట్టవచ్చనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యధిక బడ్జెట్ను కేటాయించారని అన్నారు. నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద వంటి పథకాలతో పేదల పిల్లలు కూడా ఉన్నతస్థాయికి ఎదుగుతున్నారని స్పష్టం చేశారు. ముందుగా పార్టీలో చేరిన వారికి మంత్రి కారుమూర్తి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, వైసీపీ నాయకులు రామిశెట్టి రాము, యారబాటి రామకృష్ణ, రేలంగి రాంబాబు, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, పల్లి శీనివాస్ వైఎస్సార్సీపీ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# తాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో కోటి 43 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన త్రాగునీటి ప్రాజెక్ట్ లను ప్రజా ప్రతినిధులతో కలిసి, ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. తొలుత దొండపాడు గ్రామ పొలిమేరలో ఎమ్మెల్యే కొడాలి నానికు పార్టీ నేతలు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే నానికు మంగళహారతులు ఇస్తు, పులవం-షం కురిపిస్తూ వీధివీధినా మహిళలు,గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికగా, దారి పొడువునా ఎమ్మెల్యే నానితో సెల్ఫీలు దిగుతు, కరచాలనం చేసేందుకు యువత పోటీ పడ్డారు. ముందుగా రూ"47.75లక్షల నిధులతో దొండపాడు శివారు(%ూజూ%) నందు అభివృద్ధి పరిచిన త్రాగునీటి మౌలిక వసతులు, ఇంటింటికి త్రాగునీటి ట్యాప్ కనెక్షన్లను మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, ఎంపీపీ గద్దె పుష్పరాణిల చేత ఎమ్మెల్యే నాని ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ర్యాలీగా దొండపాడు తాగునీటి వాటర్ వర్క్స్ వద్ద రూ.95.72 లక్షలనిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకర్ మరియు నూతన వాటర్ పైప్ లైన్ కనెక్షలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని గ్రామస్తులకు త్రాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ. రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడం, ఆరోగ్య భద్రత కల్పించడం, వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎన్ని అవాంతరాలు వచ్చినా సీఎం జగన్ వెనకడుగు వేయ్యాలేదన్నారు. ఎన్నికల ఫలితాల్లో గ్రామాల్లో ప్లస్ వచ్చిందా,లేక మైనస్ వచ్చిందా అని చూడకుండా గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్ ఎంతో కృషి చేశారని, ప్రజలు కూడా కుల, మతాలు, చూడకుండా జగన్ కు మద్దతు తెలపాలని ఎమ్మెల్యే కొడాలి నాని విజ్ఞప్తి చేశారు.1999 నుండి చంద్రబాబు ప్రకటిస్తున్న మేనిఫెస్టో అంశాల్లో 10 శాతం కూడా నెరవేర్చని మోసకారి అని విమర్శించారు. నేడు పర్యటనలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కొడాలి నాని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. నేను మంచి చేశానని భావిస్తేనే ఓట్లు వేయండి అంటూ మీ ముందుకు వస్తున్న సీఎం జగన్ కు మద్దతుగా, ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణ పీడను శాశ్వతంగా అంతమొందించాలని ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు. సభా వేదికపై పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు ప్రజల శ్రేయస్సుకు సీఎం జగన్ ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పిటిసి గొళ్ళ రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు , నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, వైసీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మండల వైఎస్ఆర్సిపి నాయకులు పొట్లూరి మురళీధర్, గద్దె రాము, గుడివాడ రవిబాబు, బొడ్డు రమేష్, సర్పంచ్ దుంపల వెంకమ్మ, మెరుగుమాల వెంకటేశ్వరరావు, గంటా సురేష్, గిరి బాబాయ్, కారే జోసెఫ్,రేమల్లి నిలాకాంత్ , అల్లం రామ్మోహన్రావు, రేమల్లి నీలాకాంత్, ఆర్కె, ఎండిఓ జ్యోతి , గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై చర్చకు సిద్ధం

● జగన్‌కు సవాల్ చేస్తున్నా ● రెండు నెలలు ఓపిక పట్టండి ● నిరుద్యోగులు అధైర్యపడొద్దు ● జగన్ అలా అంటే జాలి పడొద్దు ● శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన 'శంఖారావం' సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్




**పాతపట్నం,కలంకౌంటర్ :** ఏపీ సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. రోజుకో మోసం, పూటకో అబద్ధం అనేలా ఆయన పాలన సాగుతోందన్నారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన 'శంఖారావం' సభలో లోకేశ్ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ తీయని మాటలు చెప్పారని, అధికారంలోకి రాగానే అన్నీ మర్చిపోయారన్నారు. ఏటా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. రెండు నెలలు ఓపిక పట్టాలని, నిరుద్యోగులు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఈ మధ్య జగన్.. మీ బిడ్డ.. మీ బిడ్డ.. అని అంటున్నారని.. ప్రజలు జాలి చూపించొద్దని సూచించారు. పొరపాటున జగన్ ఎన్నికల్లో గెలిస్తే మీ బిడ్డనే కదా.. మీ భూమి తీసుకుంటాననంటారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి యాత్ర-2 సినిమా తీశారు. అది వైసీపీకి అంతిమయాత్రగా మారింది. డబ్బులిచ్చి సినిమాకు వెళ్లమన్నా ఎవరూ పోవడం లేదు. టీడీపీ హయాంలో జరిగిన నిర్మాణాలకు జగన్ రంగులు వేసుకుంటున్నారు. ఆయన్ను చూస్తే కోడికత్తి చంద్రబాబును చూస్తే కియా కారు గుర్తొస్తుంది. జగన్ ప్రిజనరీ..చంద్రబాబు విజనరీ. టీడీపీ అధినేతను అరెస్టు చేస్తే పార్టీ కార్యకర్తలు భయపడతారని అనుకున్నారు. కేసులకు భయపడేది లేదని జగన్ గుర్తుంచుకోవాలి. బాంబులకే భయపడని కుటుంబం మాది.. పనికిమాలిన కేసులకు భయపడతామా? అవినీతిపై చర్చకు సిద్ధమని జగన్‌కు సవాల్ చేస్తున్నా. ఎవరు ఎంత అవినీతి చేశారో చర్చలో తేలిపోతుంది. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ బోర్డులు పెడుతున్నారు. మీ తల్లి, సోదరే మిమ్మల్ని నమ్మడం లేదు. మేమెలా నమ్ముతాం? ప్రాణహాని ఉందని షర్మిల, సునీత చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంట్లో ఉన్న మహిళలకే రక్షణ కల్పించలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు కల్పించగలరా?జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన షర్మిలను బెదిరిస్తున్నారు. జగన్‌ను చూస్తే కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తొస్తారు. ఆయనకు 2 బటన్లు ఉంటాయి. బల్లపై ఒక బ్లూ బటన్, బల్ల కింద ఎర్ర బటన్. బ్లూ బటన్ నొక్కితే ఖాతాలో రూ.10 పడతాయి.. ఎర్ర బటన్ నొక్కగానే రూ.100 పోతాయి. 9 సార్లు విద్యుత్, 3 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. భవిష్యత్తులో పీల్చే గాలికీ జగన్ పన్ను వసూలు చేస్తారేమో" అని వ్యాఖ్యానించారు.

**అధికారంలోకి వచ్చాక న్యాయ విచారణ..** యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ చేతిలో కనిపించిన రెడ్ బుక్ ఇప్పటికీ చర్చనీయాంశంగానే ఉంది. ప్రస్తుత ఉత్తరాంధ్రలో లోకేశ్ చేపడుతున్న శంఖారావం సభలో పలుమార్లు లోకేశ్ రెడ్ బుక్ గురించి ప్రస్తావించారు. కురుపాం సభలోనూ లోకేశ్ రెడ్ బుక్ గురించి మాట్లాడారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారుల పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రెడ్ బుక్ లో ఉన్నవారిపై న్యాయ విచారణ చేపడతాం అని తెలిపారు. ఎర్ర బుక్ అంటే వైసీపీ నేతలు ఉచ్చ పోసుకుంటున్నారని లోకేశ్ ఎద్దేవా చేశారు. ఊరూరా లోకేశ్ ఎర్ర బుక్ చూపిస్తున్నాడని నాపై కోర్టుకు వెళ్లారు. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయండి అని కోర్టుకెక్కారు. అరే... వారెంట్ ఎందుకయ్యా... నేను ఇక్కడే ఉన్నాను కదా... మీ జగన్ లాగా బెయిల్ తీసుకుని భయపడే వ్యక్తిని కాను. దమ్ము ధైర్యం గల వ్యక్తిని నేను. ఏ తప్పు చేయలేదు కాబట్టే ఇవాళ నేను ప్రజల మధ్యకు వచ్చాను" అని స్పష్టం చేశారు. అరాచకాలకు ఎదురొడ్డి పోరాడుతున్న కొందరు కార్యకర్తలపై రౌడీషీట్లు తెరిచారని, తాము అధికారంలోకి వచ్చాక కోర్టుకు వెళ్లి ఆ రౌడీషీట్లు ఎత్తేసే బాధ్యత నాది అని సభా ముఖంగా హామీ ఇచ్చారు.

# కలంకౌంటర్ దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలి - శ్రీశ్రీశ్రీ ఆత్మానంద స్వామి

● కలంకౌంటర్ దినపత్రిక క్యాలండర్ ను ప్రదర్శించిన స్వామీజీ



**కందుకూరు,కలంకౌంటర్ :** కలంకౌంటర్ దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలి అని శ్రీశ్రీశ్రీ ఆత్మానంద స్వామీజీ ఆశీస్సులు అమలు చేశారు. ప్రముఖ యోగ, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ ఆత్మనంద స్వామీజీ మంగళవారం కలంకౌంటర్ దినపత్రిక క్యాలండర్ ను ప్రదర్శించారు. కలంకౌంటర్ దినపత్రిక క్యాలెండర్ ను స్వామీజీ తన పీఠం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలం కౌంటర్ దినపత్రిక భవిష్యత్తులో మంచి అభివృద్ధి చెంది పాఠకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటుందని స్వామీజీ ఆశీస్సులు అందజేశారు. కలంకౌంటర్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ రవికుమార్ గుప్తాని, స్టేట్ కోఆర్డినేటర్ చక్కా వెంకట కేశవరావును అభినందించారు.



# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస పుస్తకాన్ని గంగాధరశాస్త్రికి బహూకరణ



**హైదరాబాద్, కలంకౌంటర్ :** ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువు శ్రీ నిత్యానంద శిష్యులు శ్రీమాన్ నిత్యాగిరిజానంద, శ్రీమాన్ ప్రద్యుమ్నా రెడ్డి, మా నిత్యా గిరిజానంద, మా హరిత, మా గీత, శ్రీమాన్ లు హైదరాబాద్ లోని 'భగవద్గీతా ఫౌండేషన్' కార్యాలయాన్ని సందర్శించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గీతా గాన ప్రవచన ప్రచార కర్త డా॥ ఎల్ వి గంగాధర శాస్త్రి ని కలిసి UNITEDS STATES OF KAILASA పుస్తకాన్ని బహూకరించారు. అనంతరం సనాతన ధర్మ విషయాలపై చర్చించారు.

# వాగ్దానాలు విస్మరించి రైతులను సీఎం జగన్ అవమానించారు

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**అమరావతి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి జగన్ నిజంగా రైతుల పక్షపాతి అయితే వారంతా ఎందుకింత నైరాశ్యంలో ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రచారం చేసుకుంటోన్న సీఎం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అవమానించిన మాట వాస్త వం కాదా? అని నిలదీశారు. ప్రతి ఒక్కరి నెత్తిన రూ.2.5లక్షల అప్పు ఉంచారన్నారు. విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆమె ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బటన్ నొక్కి నిధులు లాగేసుకుంటున్నారు. 'విత్త నం నుంచి మార్కెటింగ్ వరకు రైతులను ముందుండి నడిపిస్తామని జగన్ అధికారంలోకి రాకముందు చేసిన ప్రసంగాలకు వాస్తవాలకు మ ధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలవడం అత్యంత ఆవేదన కలిగిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన వ్యవసాయ దారులను ఆదుకోలేదు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఏమయ్యాయి?. నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ న్యాయం చేయలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదల చేస్తోన్న నిధులతో కనీసం సాగునీటి కాలువ మరమ్మతులు కూడా చేయించలేని దయనీయ పరిస్థితిలో పాలన సాగిస్తున్నారు. తనకున్న అలవాటు ప్రకారం బటన్ నొక్కి చివరికి రైతులకు కేంద్రం ఇస్తోన్న నిధులను కూడా లాగేసుకుంటున్నా రని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రైతులను కూడా అరెస్టు చేస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ ధ్వజమెత్తారు.

# ఓటర్ల తుది జాబితా - 2024పై సంతృప్తిని వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు

సంవిధాన్ బచావో ట్రస్టు పిల్ పై తుది తీర్పు వెల్లడించిన సుప్రీమ్ కోర్టు

**అమరావతి, కలంకౌంటర్ :** దేశంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబిత %--% 2024 రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ప్రక్రియ పట్ల సుప్రీం కోర్టు సంతృప్తిని వ్యక్తం చేసింది. సంవిధాన్ బచావో ట్రస్టు సుప్రీమ్ కోర్టు లో ధాఖలు చేసిన రిట్ పిటీషన్ పై సోమవారం కోర్టు తీర్పును వెల్లడించింది. డూప్లికేట్, ఘోస్టు ఓటర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోలేదని నిందించే అవకాశం ఏ మాత్రము లేదని సుప్రీం కోర్టు భావించింది. ఈ విషయంలో తదుపరి ఆదేశాలు అవసరం లేదని గౌరవ న్యాయ స్థానం భావిస్తూ ఈ పిల్ పై విచారణను ముగిస్తున్నట్లు తుది తీర్పులో పేర్కొన్నదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించే విధంగా భారత ఎన్నికల సంఘాన్ని అదేశించాలని కోరుతూ సంవిధాన్ బచావో ట్రస్టు సుప్రీమ్ కోర్టులో పిల్ (రిట్ పిటిషన్ నెం.1288/2023) ను దాఖలు చేసింది. ఈ కేసు విషయంలో భారత ఎన్నికల సంఘం స్పందిస్తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950, ఓటర్ల నమోదు నియమాలు, నిబంధనలు -1960 ప్రకారము స్వచ్ఛమైన సమగ్ర ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అనుసరిస్తున్న ప్రక్రియ, తీసుకుంటున్న సమగ్ర చర్యలను సుప్రీం కోర్టుకు వివరించింది. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలో భారత ఎన్నికల సంఘం అనుసరిస్తున్న వ్యూహాత్మమైన చర్యలు, ప్రక్రియకు భారత ఉన్నత న్యాయ స్థానం సంతృప్తిని వ్యక్తం చేస్తూ సంవిధాన్ బచావో ట్రస్టు పిల్ ను కొట్టేసింది.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com